క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ విజయానికి కార్యకర్తలు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకుడు నూతలపాటి శ్రీనివాసరాజు

కాజులూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం సాధించి రాష్ట్రంలో పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చేలా కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ ఎన్నికల పరిశీలకులు నూతలపాటి శ్రీనివాసరాజు అన్నారు. కాజులూరు రైతుభవన్‌లో ఆదివారం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. సర్పంచ్ దండంగి సరోజని అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునేందుకు సీఎం జగనన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని నవరత్నాల పథకంలో భాగంగా ఇచ్చిన హామీలతో పాటు అదనంగా మరో 50 కొత్త పథకాలు అమలు చేశారన్నారు. గ్రామాల్లో జగనన్న పథకాలు ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడ్డాయో వారికి వివరిస్తూ రానున్న ఎన్నికల్లో వారంతా ఫ్యాను గుర్తుకు ఓటు వేసేలా చుడాలన్నారు. కార్యక్రమంలో మండల గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పీఏసీఎస్ చైర్మన్లు, పలు స్థానిక సంస్థల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేమంతా సిద్ధం.. సభను విజయవంతం చేయాలి

కె.గంగవరం: ఈ నెల 19న కాకినాడ రూరల్‌లో జరిగే మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ పిలుపునిచ్చారు. కె.గంగవరంలో ఆదివారం మండలంలోని 26 గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి సిద్ధం సభకు అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం జగన్ నిర్వహిస్తున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర విజయవంతంగా సాగుతోందన్నారు. ప్రతిపక్ష పార్టీలు సీఎం జగన్‌కి వస్తున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో చేయకూడని పనులు ప్రతిపక్షాలు చేస్తున్నాయని విమర్శించారు. సంక్షేమం అన్ని వర్గాలకు అందించిన సీఎం జగన్ పాలన మళ్లీ రావాలంటే ప్రతి కార్యకర్త నడుం బిగించి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని గ్రామాల నుంచి పార్టీ నాయకులు, అభిమానులు, సామాన్య ప్రజలు, కార్యకర్తలు సిద్ధం సభకు హాజరై సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి భారీ స్వాగతం పలకడానికి సమాయత్తం కావాలని కోరారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టికూటి రాజశేఖర్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పండు గోవిందరాజు, వైస్ ఎంపీపీ దూడల చినబాబు, బీసీ నాయకులు పంపన సుబ్బారావు, కాపు నాయకులు అడపా నారాయణ స్వామి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అపురూప చిత్రం



రాజు చిత్రీకరించిన అంబేడ్కర్ చిత్రం

మండపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏడిద కొత్తపేటకు చెందిన పైడిమళ్ల రాజు అపురూపమైన చిత్రాన్ని చిత్రీకరించారు. మహిళా సాధికారత, మహిళల్లో సామాజిక న్యాయం, చైతన్యం, మహిళా విద్య పెంపొందించేలా ఈ చిత్రాన్ని రూపొందించారు. చిత్రకారుడిని సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, వైఎస్సార్ సీపీ నాయకులు పలివెల సుధాకర్, టపా వీరగోవిందరావు, పసుమర్తి నాగబాబు, కుడుపూడి రాంబాబు, రామిశెట్టి శ్రీహరి తదితరులు అభినందించారు.

వైఎస్సార్ సీపీకి మెండుగా ప్రజల ఆశీస్సులు

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి రాష్ట్ర ప్రజలందరికీ చేరవేసిన సీఎం జగన్‌కి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. ఈ నెల రోజులు పార్టీ కార్యకర్తలంతా సమష్టిగా పనిచేసి వైఎస్సార్ సీపీ విజయానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మారేడుబాకలో పార్టీ మండల కన్వీనర్ పిల్లా వీరబాబు ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ తోట మాట్లాడారు. సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు నివాసం వద్ద ఈ సభ జరిగింది. ప్రతి కార్యకర్త పార్టీ విజయాన్నందించడానికి మనసు పెట్టి పని చేయాలని త్రిమూర్తులు పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ నేత పాపారాయుడు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం రెండోసారి అధికారం చేపడితే ప్రజలకు మరింత సుపరిపాలన అందుతుందన్నారు. ఇప్పుడున్న సంక్షేమ కార్యక్రమాలకు మరిన్ని పథకాలు జోడించి పేద, బడుగు వర్గాల ప్రజలను సీఎం జగన్ అభివృద్ధిలోకి తీసుకువస్తారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి భవాని, సర్పంచ్ మట్టపర్తి గోవిందరాజు, ఉప సర్పంచ్ టేకి దుర్గారావు, ఎంపీటీసీ చొల్లంగి సత్యవేణి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మండుటెండలో నీటి కుండ

- పోషకాలు మెండుగా లభించే పుచ్చకాయ
- వేసవి సీజన్‌లో ఊపందుకున్న విక్రయాలు
- తమిళనాడు, నెల్లూరు నుంచి దిగుమతి
- ఇతర రాష్ట్రాల్లోనూ కోరుమిల్లి వాసుల విక్రయాలు



అమలాపురంలో పుచ్చకాయలను విక్రయిస్తున్న కోరుమిల్లి వ్యాపారి



అమలాపురంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పుచ్చకాయలు

కపిలేశ్వరపురం: నడి ఎడారిలో ఒయాసిస్సు కనిపిస్తే ఎలాంటి అనుభూతి కలుగుతుందో.. మండుటెండలో కంటికి కనిపించే పుచ్చకాయతో అంతే ఆనందం ప్రస్ఫుటమవుతుంది. పచ్చగా.. ఆకర్షణీయంగా నిగనిగలాడే పుచ్చకాయ.. ఆకలిని, దాహాన్ని తీర్చే ప్రత్యేకతను కలిగి ఉంది. నీటి శాతం అధికంగా ఉండే ఈ పుచ్చకాయలో పోషక విలువలెన్నో ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందువల్లే వేసవి వచ్చిందంటే చాలు.. పుచ్చకాయల విక్రయాలు గణనీయంగా పెరుగుతాయి. కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామస్తులకు పుచ్చకాయల వ్యాపారం జీవనోపాధిని కల్పిస్తోంది. కోరుమిల్లి గ్రామానికి చెందిన సుమారు 200 కుటుంబాల వారు ఈ వ్యాపారం పైనే ఆధారపడ్డారు.

పోషకాలు ఇలా..

పుచ్చకాయలో విలువైన పోషకాలు, శరీరానికి కావాల్సిన నీరు లభ్యమవుతాయి. తేలిగ్గా అరగడంతో పాటు, జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. రోగ నిరోధక శక్తిని పెంచే బీటా కెరోటిన్, సీ, ఈ, కే విటమిన్లు, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియంట్లు ఉంటాయి.

పుచ్చకాయల్లో రకాలివీ..

ఇందులో షుగర్‌బేబీ, నాందారి, ఆర్కిమెన్ తదితర రకాలున్నాయి. మొత్తంగా నల్ల, తెల్ల రంగు కాయలుగా పిలుస్తారు. నల్లకాయలు అన్ని కాలాల్లోనూ పండుతుంది. విజయవాడ పరిసర ప్రాంతాల్లో సైతం పండే నల్లకాయల్లో తినదగిన ఎర్రటి భాగం తక్కువగా ఉంటుంది. ఈ రకం పంట వర్షానికి తడిస్తే పంట దెబ్బతిని, కాయ లోపలి భాగం పాడవుతుంది. అందుకే వీటిని ముక్కలు చేసి కాకుండా కాయలుగానే అమ్ముతుంటారు. తెల్లకాయలు తమిళనాడు, నెల్లూరు ప్రాంతాల నుంచి తెస్తారు. వేసవికాలంలోనే పండుతుంది. ఇందులో ఎర్రటి భాగం ఎక్కువగా ఉంటుంది. ముక్కలుగా కూడా చేసి అమ్ముతుంటారు. నల్లకాయ సుమారు 3 కేజీలుండగా, కేజీ 20 చొప్పున అమ్ముతున్నారు. తెల్లకాయ సుమారు 15 కేజీలు వరకుంటుంది. కేజీ రూ.30 వరకూ విక్రయిస్తున్నారు.

కోరుమిల్లిది ప్రత్యేక స్థానం

పుచ్చకాయ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో రహదారుల పక్కన విక్రయిస్తున్నారు. మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాల్లో రాయవరం, పసలపూడి, మాచవరం, మండపేట, ద్వారపూడి, కాజులూరు ప్రధాన రహదారుల్లో పెద్ద విక్రయదుకాణాలున్నాయి. పుచ్చకాయల వ్యాపారంలో కపిలేశ్వరపురం మండలం కోరుమిల్లి గ్రామస్తులు ప్రముఖంగా ఉన్నారు. పెద్ద కోరుమిల్లికి చెందినవారు హైదరాబాద్, ఒడిషా, కర్ణాటక, విజయవాడ, విశాఖపట్టణం తదితర ప్రాంతాల్లో నర్సరీలనూ నిర్వహిస్తున్నారు. అదే గ్రామ శివారు చిన్న కోరుమిల్లికి చెందిన వారు జిల్లాలోని పలు ప్రాంతాలతో పాటు, కాకినాడ, యానాం, అమలాపురం, అనకాపల్లి, పెందుర్తి, కొత్తవలస, సాలూరు, విజయనగరం ప్రాంతాల్లో పుచ్చకాయల దుకాణాలను నిర్వహిస్తున్నారు. ఆయా వ్యాపారాల్లో గ్రామానికి చెందిన సుమారు 200 కుటుంబాలు ఆధారపడి ఉన్నాయి.

వేసవి మంచి సీజన్



వేసవి సీజన్‌లో పుచ్చకాయలను ముక్కలుగా చేసి అమ్ముతుంటాం. వినియోగదారునికి రుచి, ఆరోగ్యం గ్యారంటీగా దొరుకుతుంది. తమిళనాడు, నెల్లూరు, విజయవాడ ప్రాంతాల నుంచి పుచ్చకాయలను కొని తెస్తుంటాం. ఒక్కోసారి మంచి లాభాలు వస్తుండగా, కొన్ని సార్లు నష్టాలను సైతం భరించాల్సి వస్తోంది. పది లోడ్లలో రెండు నుంచి మూడు లోడ్లలో కాయలు దెబ్బతింటుంటాయి. వినియోగదారుల ఆదరణ వల్ల ప్రస్తుతం వ్యాపారం సజావుగా సాగుతోంది.

– తుట్టుపు వీరబాబు, చినకోరుమిల్లి, కపిలేశ్వరపురం మండలం

ఆరోగ్యానికి మంచిది



పుచ్చకాయ ఆరోగ్యానికి ఎంతో మంచిది. 91 శాతం నీటితో నిండిన వంద గ్రాముల పుచ్చ పండులో 46 కేలరీల శక్తి శరీరానికి అందిస్తుంది. 7.6 గ్రాముల పిండి పదార్థాలు, 26 మి.గ్రా. విటమిన్ ఎ, 170 మి.గ్రా. పొటాషియం, 12 మి.గ్రా. విటమిన్ సి, 0.1 మి.గ్రా. బి6, 0.6 గ్రాముల ప్రొటీన్, 0.4 గ్రాముల ఫైబర్ ఉంటాయి. కొలస్ట్రాల్, ఫ్యాట్, సోడియంలు పెద్దగా ఉండకపోవడంతో అనారోగ్యాన్ని కలిగించదు.

– డాక్టర్ పి.రత్నకుమారి, అంగర పీహెచ్‌సీ, కపిలేశ్వరపురం మండలం

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



మంజేరులో గండి గోపాల్ తదితరులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్

కాజులూరు: మండల గ్రామాల్లో పలు పార్టీల నుంచి వైఎస్సార్ సీపీలో చేరికల పర్వం జోరుగా సాగుతుంది. టీడీపీ, జనసేన, బీజేపీల కూటమి విధానాలతో విసుగు చెంది పార్టీలోని కొందరు నాయకులు, కార్యకర్తలు కూటమిని వీడి వైఎస్సార్ సీపీ కండువాలు కప్పుకుంటున్నారు. శీలలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ కార్యదర్శి దొమ్మేటి కొండ ఆధ్వర్యంలో సుమారు 50 మంది జనసేన కార్యకర్తలు ఆదివారం వైఎస్సార్ సీపీలో చేరగా, మంజేరులో జనసేన, టీడీపీ నాయకులు స్థానిక పీఏసీఎస్ మాజీ చైర్మన్ గండి గోపాల్, గండి కనకనాయుడు, యాళ్ల బాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. పల్లిపాలెం శివారు నడుంపాలెంలో టీడీపీ నుంచి కాకి ప్రసాద్ తన అనుచరులు సుమారు 50 మందితో వైఎస్సార్ సీపీలో చేరారు. రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్, పార్టీ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు నూతలపాటి శ్రీనివాసరాజు తదితరులు పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి స్వాగతం పలికారు. సూర్యప్రకాశ్ మాట్లాడుతూ జగనన్న పాలన మెచ్చి ఇతర పార్టీల నుంచి కార్యకర్తలు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలందరికీ సుముచిత స్థానం కల్పిస్తామన్నారు.



పల్లిపాలెంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కాకి ప్రసాద్‌ను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్

సిద్ధం సభను ఎవరూ ఆపలేరు



సిద్ధం సభకు మేమంతా సిద్ధం అని చెబుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీదేవి, కౌన్సిలర్‌లు తదితర పార్టీ నేతలతో ఎంపీ బోస్, ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్

రామచంద్రపురం: ఎన్ని అవాంతరాలు ఎదురైనా... ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల వద్దకు వస్తున్న బస్సు యాత్రను, సిద్ధం సభలను, ఎవరూ ఆపలేరని మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. త్వరలో జిల్లాలో జరగబోయే సిద్ధం సభకు సంబంధించిన సన్నాహక సమావేశాన్ని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్‌లు నిర్వహించారు. పట్టణ పార్టీ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో జరగనున్న సిద్ధం సభకు ప్రజలందరూ తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రజల్లో సీఎం జగన్‌కు ఉన్న ఆదరణను ప్రతిపక్షాల ఎన్ని కుట్రలు చేసినా నిలువరించలేరన్నారు. వారు ఎన్ని హామీలు ఇచ్చినా ప్రజలు వారి వెంట లేరని తెలిసి ముఖ్యమంత్రి జగన్‌పై హత్యాయత్నం చేశారన్నారు. అనంతరం ఎంపీ బోస్ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మీద జరిగిన కుట్రను ఛేదించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి కుట్రల నుంచి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రజాస్వామ్యంలో ఒక ముఖ్యమంత్రిపై ఇలాంటి ఘటన జరగడం చాలా బాధాకరం మని ఎంపీ బోస్ అన్నారు. వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, కౌన్సిలర్లు కేతా శ్రీను, పెంటపాటి శ్రీదేవి, పోతంశెట్టి వెంకట శ్యామల, కేతా సుజాత, తోట అమ్మాజీ, కొండేపూడి సూర్యకుమారి, పార్టీ నేతలు పెంటపాటి శ్రీను, పోతంశెట్టి గోపాలకృష్ణ, కోటిపల్లి శివాజీ గుత్తుల వీరన్న శెట్టి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు బాబా సాహెబ్ అంబేడ్కర్



హసన్‌బాదలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పిస్తున్న ఎంపీ బోస్



బార్ అసోసియేషన్‌లో భారత రాజ్యాంగ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు



దేగలపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న గొల్లపాలెం ఎస్సై తులసీరామ్

- ఎంపీ బోస్, ఎమ్మెల్యే అభ్యర్థి సూర్యప్రకాశ్
- వాడవాడలా ఘనంగా జయంతి సంబరాలు

రామచంద్రపురం: అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడిన కృషీవలుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, కౌన్సిలర్లు నేతలు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పుస్తకావిష్కరణ

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశంలో భారత రాజ్యాంగ పుస్తకాన్ని సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. భారత పార్లమెంటు సెంట్రల్ హాలులో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాల నుంచి సేకరించిన అంబేడ్కర్ స్వహస్తాలతో రాసిన రాజ్యాంగ ప్రతిని ఇక్కడ ఆవిష్కరించారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మల్లిడి హరినాథ్‌రెడ్డి, కార్యదర్శి సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు డీఎస్ శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి వీర్రెడ్డి, మహిళా ప్రతినిధి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

కాజులూరులో..

కాజులూరు: అంబేడ్కర్ ఆలోచనా విధానాలు సీఎం జగన్ పాలనలో నూరుశాతం అమలవుతున్నాయని ఆయన ఆశయ సాధనకు జగనన్న ఎంతగానో దోహదపడుతున్నారని ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను ఆదివారం కాజులూరు మండల గ్రామాల్లో ప్రజలు, నాయకులు ఘనంగా నిర్వహించారు. కాజులూరులో జరిగిన కార్యక్రమంలో ఎంపీ బోస్ పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పుట్టినరోజు కేక్ కట్ చేసి స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. పలు గ్రామాల్లో అన్నదానాలు నిర్వహించారు.

రూరల్‌లో..

రామచంద్రపురం రూరల్: మండలంలోని పల్లెల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని నీలిరంగు జెండాలు రెపరెపలాడాయి. రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ మండలంలోని పలు చోట్ల అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ద్రాక్షారామలో యానం సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో సూర్యప్రకాశ్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు వైఎస్సార్ సీపీ రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఆదివారం తన స్వగ్రామం హసన్‌బాదలో ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ బోస్ మాట్లాడుతూ విలువలతో కూడిన గొప్ప రాజనీతిజ్ఞుడు అంబేడ్కర్ అన్నారు.

వాడవాడలా అంబేడ్కర్ జయంతి..

కె.గంగవరం: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం అంబేడ్కర్ జయంతి ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. బాలాంత్రంలో మాజీ ఎంపీపీ, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే పలు గ్రామాల్లో ఆయా నాయకులు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జగనన్న హయాంలో ప్రజల వద్దకే పాలన



చేదువాడలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ అభ్యర్థి సూర్యప్రకాశ్



కాజులూరులో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీ పిల్లి సుభాష్‌చంద్ర బోస్

కాజులూరు: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థతో ప్రజల వద్దకే సంక్షేమ పాలన అందుతుందని రామచంద్రపురం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాశ్ అన్నారు. మండలంలోని చేదువాడలో పిల్లి సూర్యప్రకాశ్, కాజులూరులో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ ఇంటింటా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేదువాడలో సూర్యప్రకాశ్ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ కార్యాలయంలో చేయించుకోవలసిన ఏ చిన్న పనికైనా ప్రజలు జిల్లా, మండల కేంద్రాలకు వెళ్లి రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. సీఎం జగన్ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి అన్ని శాఖల అధికారులను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉంచారన్నారు. ప్రభుత్వం నుంచి జరగాల్సిన ప్రతి పని వలంటీర్ల ద్వారా సచివాలయ ఉద్యోగులే ప్రజల వద్దకు వచ్చి పూర్తి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ గత టీడీపీ హయాం నుంచి పాతుకుపోయిన దళారీ వ్యవస్థకు సీఎం జగన్ చెల్లుచీటీ పలికారన్నారు. గత పాలనలో అరకొరగా వచ్చే ప్రభుత్వ పథకాలు సైతం జన్మభూమి కమిటీ సిఫారసుల మేరకు టీడీపీ కార్యకర్తలకే ఇచ్చేవారని సామాన్యులకు న్యాయం జరగాలంటే దళారుల చుట్టు తిరగాల్సి వచ్చేదన్నారు. అయితే జగనన్న ప్రజాసంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలన్నీ పారదర్శకంగా అమలు చేస్తున్నారని పార్టీలు, వర్గ విభేదాలకు తావివ్వకుండా ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా వివిధ పథకాల లబ్ధి మొత్తం నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అతుందన్నారు. కాజులూరులో రాజ్యసభ సభ్యుడు బోస్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడాలంటే సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాలన్నారు. జగనన్న ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలన్నీ నూరుశాతం అమలు చేయడంతో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా ఎన్నికల్లో ప్రకటించిన పథకాలు అమలు చేస్తున్నారన్నారు. భారతదేశం మొత్తం మీద ఇంత భారీ ఎత్తున పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వనుం వెంకటసుబ్బారావు, గ్రామ సర్పంచ్‌లు దండంగి సరోజని, గంజా దేవి, సూరిబాబు, గుంటూరి అప్పారావు, పిల్లి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



రాయవరంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ రామకృష్ణ తదితరులు

మండపేట: అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సమాన హక్కులు కల్పించడం కోసం గొప్ప రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ అంబేడ్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వాణీమహల్ మహనీయుల సెంటర్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం దేశ ప్రజలకు గొప్ప వరమని కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాల స్ఫూర్తిగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సీ నేతలు మాట్లాడుతూ తోట త్రిమూర్తులు చొరవతో ప్రధాన కూడలిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దళిత జాతి గర్వించదగ్గ విషయమన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలోనూ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. జాతీయ బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకుడు కోన సత్యనారాయణ, మల్లువలస గణపతి ఆధ్వర్యంలో స్థానిక వాణీమహల్ మహనీయుల సెంటర్‌లో, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టీకేవీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అలాగే ఏడిద, ఇప్పనపాడు, కేశవరం గ్రామాల్లోని అంబేడ్కర్ విగ్రహాలకు శ్రద్ధాంజలి ఘటించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ దుర్గారాణి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి రాధాకృష్ణ, రైస్ మిల్లర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభి రామయ్య చౌదరి, వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, షేక్ అండ్ షేక్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా, కౌన్సిలర్లు పోతంశెట్టి ప్రసాద్, సవరపు సతీష్, పిల్లి శ్రీనివాస్, మెండు బాపిరాజు, గ్రంధి శ్రీనివాస్, శెట్టి కల్యాణి, నీలం దుర్గమ్మ, కొప్పిరెడ్డి పద్మావతి, జొన్నపల్లి సత్తిబాబు, మారిశెట్టి సత్యనారాయణ, అమలదాసు లక్ష్మి, శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు పంపన శ్రీనివాస్, ఎస్సీ నాయకులు పాలమాల సత్తిబాబు, కనికెళ్ల ప్రసాద్, సాదే ప్రేమ్‌కుమార్, పెనుమచ్చి బాబుసుకుమార్, సుందరపు సత్తిబాబు, సాదే సతీష్‌కుమార్, కనికెళ్ల పల్లవి, కొడమంచలి భాస్కరరావు, మందపల్లి సంజీవ్, పార్టీ నాయకులు శెట్టి నాగేశ్వరరావు, పిఠాపురం సత్యనారాయణ, మొండి మురళి, సూరంపూడి సత్యప్రసాద్, ముక్కా దాలయ్య, సొసైటీ అధ్యక్షుడు పెంకె గంగాధర్, సాధన శివభగవాన్, పేకేటి మాణిక్యం, అధికారి శ్రీనివాస్, ఎండీ గౌస్‌మొహిద్దీన్, సర్కార్, గోరు అన్నవరం తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అంబేడ్కర్ విగ్రహాల వద్ద ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ నివాళులర్పించారు.

రాయవరం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణాత్మకంగా అమలు చేసినప్పుడే ఆయనకు ఘన నివాళులు అర్పించినట్టవుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాయవరంలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో దళితపేటలో ఉన్న నాలుగు అంబేడ్కర్ విగ్రహాలకు పలువురు నేతలు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలోఎంపీటీసీ సభ్యులు గంటి రోజా, పోలిమాటి సుధాకర్, మాజీ సర్పంచ్ పాలింగి చినబాబు, దళిత నేతలు లంక చందు, మందపల్లి కొండలరావు, కందుకూరి గంగరాజు, నేతల రాజు, బుంగ సూర్యారావు, గొట్టి ప్రసాద్, కొమారపు ప్రదీప్ కుమార్, ఈరెళ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

కపిలేశ్వరపురం: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ ఆశయ సాధనతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుందని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని 19 గ్రామాల్లో ఆదివారం అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. పడమర ఖండ్రికలో మండపేట రూరల్ సీఐ శ్రీధర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ యువనేత తోట పృథ్వీరాజ్ పడమర ఖండ్రిక, అంగర, టేకి గ్రామాల్లోని జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ మేథాశక్తి ప్రపంచ వైజ్ఞానిక శక్తిని పెంచాయన్నారు. మండలంలోని సచివాలయాలు, ఎంపీడీఓ, తహసీల్దార్, ఐసీడీఎస్, పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేశారు. కపిలేశ్వరపురం, తాతపూడి, అంగర, పడమర ఖండ్రిక, వల్లూరు, వెదురుమూడి, నేలటూరు, నిడసనమెట్ట, వడ్లమూరు, నిడసనమెట్ట, అచ్యుతాపురం, నల్లూరు, కాలేరు, టేకి, మాచర, కోరుమిల్లి, నాగుల చెరువు, వాకతిప్ప అద్దంకివారిలంక, కేదారిలంక గ్రామాల్లో జయంతి కార్యక్రమాలు జరిగాయి. ప్రజాప్రతినిధులు, దళిత, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పడమర ఖండ్రికలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పృథ్వీరాజ్